జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం | 25 | మార్చి | 2025 ♦ పేజీలు : 6

# నవజాత శిశువును ఆశీర్వదించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**రామగిరి, మార్చి 24 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదివారం రామగిరి మండలంలోని పన్నూరు గ్రామా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ కుమారుడికి తన ఆశీస్సులు అందించారు. మహేష్ దంపతులను అభినందించారు.



2 లో..

## సబ్కా సాత్.. సబ్ కా వికాస్ పేరుకే నా..

# మాకు నిధులేవి..?

- పేదలకు రాజ్యాంగం కల్పించిన విద్యా వైద్యం ఎక్కడ..?
- పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ



# నష్టపోయిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల అర్బన్, మార్చి 24, (ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.రైతులు అధైర్య పడవద్దు అని,అకాల వర్షాలకు పంట నష్టం జరిగిన వెను వెంటనే జిల్లా,మండల స్థాయి వ్యవసాయ అధికారులు,రైతు నాయకులతో మాట్లాడాను అని పంట నష్టాన్ని అంచనా వేయటం జరిగింది అని,రైతు పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు.దేశంలో ఎక్కడాలేని విధంగా ఏకకాలంలో 21 వేల కోట్ల రైతు రుణమాఫీ,4 ఎకరాలకు రైతు భరోసా అమలు చేయడం జరిగిందని,లక్ష్మి పూర్ సీడ్ ప్రాసెస్ యూనిట్ అతి త్వరలో పూర్తి అవుతుందని గత ప్రభుత్వ హయంలో నిధుల కొరతతో కొంత ఆలస్యం అయిందని అన్నారు,కౌలు రైతులు,రైతు కూలీల పక్షాన

మిగతా 2 లో...

## లైసెన్స్ లేకుండా నడుపుతున్న

# పెట్రోల్ బంక్ సీజ్

- జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్
- కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని భార్గవి సర్వీస్ స్టేషన్ ను సీజ్ చేసిన అధికారులు

**కాల్వ శ్రీరాంపూర్, (ప్రజా జ్యోతి) మార్చి -24 :** లైసెన్స్ లేకుండా నడుపుతున్న పెట్రోల్ బంక్ ను సీజ్ చేస్తున్నట్టు

మిగతా 2 లో...



# పంటనష్ట పోయిన రైతులు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదు..

**ధర్మపురి, (మార్చి 24), ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లాలో ఇటీవల కురిసిన వడగళ్ల వాన కారణంగా పంట నష్టం జరిగిన రైతులను ప్రభుత్వం తరఫున ఆదుకునే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని సోమవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వడగళ్ల వానకు జగిత్యాల జిల్లాలో పలు మండలాల్లో మొత్తం 3376 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని,సుమారు 2138 మంది రైతులు నష్టపోవడం జరిగిందన్నారు.ధర్మపురి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని,ధర్మపురి బుగ్గరం, ఎండపెల్లి, వెల్గటూర్ గొల్లపెల్లి, పేగడపెల్లి

మిగతా 2 లో...



# సబ్కా సాత్.. సబ్ కా వికాస్ పేరుకే నా.. మాకు నిధులేవి..

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 24, ప్రజాజ్యోతి:** దేశంలోని చారిత్రాత్మకంగా అణచివేయబడిన, వ్యవస్థాపితంగా బహిష్కరించబడిన దళితుల గళంగా పార్లమెంట్‌లో పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ సోమవారం గంభీరంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్‌కా వికాస్ అని చెప్పిన ప్రభుత్వం, దళితుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించామన్న హామీ ఇచ్చినప్పటికీ, అసలు ఈ బడ్జెట్‌లో ఆ నిధులు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. దళితుల అభివృద్ధి ఎక్కడ కనిపిస్తోంది.. దళితుల హక్కైన వాటా ఎందుకు అందడం లేదు అని ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 ప్రకారం ప్రభుత్వం దళితుల విద్యా, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించాలి, సామాజిక అన్యాయాల నుండి రక్షించాలి కానీ ఈ బడ్జెట్‌లో సంక్షేమ నిధుల కేటాయింపు కేవలం ₹1,65,000 కోట్లు ఇది మొత్తం బడ్జెట్‌లో కేవలం 3.25% మాత్రమే కానీ దళితులు దేశ జనాభాలో 16% ఉన్నారు. రైతులకు తగిన వాటా ఎందుకు ఇవ్వడం లేదనీ ప్రశ్నించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు దళిత వ్యాపారులకు ప్రత్యేక పన్ను రాయితీలు, విద్యా, ఉపాధి అవకాశాల పెంపు, సాంకేతిక అభివృద్ధి, పరిశ్రమల విస్తరణ కోసం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలనీ డిమాండ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో దళిత సమాజానికి ప్రత్యేకంగా దృష్టి సారించాలి ఎస్సీ కాలనీల అభివృద్ధి, గృహ నిర్మాణం మెరుగుపరచాలన్నారు. తెలంగాణ దేశ జిడిపిలో 36% కంటే ఎక్కువ వాటా ఇస్తుంటే, కేవలం 15% నిధులు మాత్రమే తిరిగి రావడం అన్యాయం అని ఎంపీ కేంద్రాన్ని నిలదీశారు.

- **ఈ క్రింది విధంగా ప్రధాన డిమాండ్లు కోరారు:**

**బీజేపీ కుంభ మేళా కి రైళ్లు కేటాయించినట్లుగా పెద్దపల్లి నుండి తిరుపతి,శబరిమలై కి ప్రయాణికులకు ప్రత్యేక రైలు కనెక్షన్లు కల్పించాలి**

**పెద్దపల్లిలో బిపిఓ కేంద్రం ఏర్పాటు చేయాలి**

**చెన్నూరులో టెక్స్ టైల్ పార్కులు ఏర్పాటు చేయాలి**

**ఎన్ టీపీసీ, సింగరేణి విస్తరణతో కొత్త ఉద్యోగాలు కల్పించాలి**

**ధర్మపురి మరియు రామగిరి దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి**

**దళితుల కోసం కోల్డ్ స్టోరేజ్, గిడ్డంగి సదుపాయాలు అందించాలి**

**పెద్దపల్లి ,మంచిర్యాల లలో రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలి**

తెలంగాణకు, ముఖ్యంగా పెద్దపల్లికి తగిన నిధుల కేటాయింపులు జరగాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. దళితులకు న్యాయం జరగాలి, సమగ్ర అభివృద్ధి జరగాలి. ఇది నిజమైన వికాస్ కావాలనీ ఆయన స్పష్టం చేశారు.

## లైసెన్స్ లేకుండా నడుపుతున్న పెట్రోల్ బంక్ సీజ్




(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ తెలిపారు. సోమవారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని భార్గవి సర్వీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించి లైసెన్సు లేని కారణంగా సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ, తనిఖీలలో భార్గవి సర్వీస్ స్టేషన్ (యజమాని వి.రమేష్ ) ఫారం బీ లైసెన్స్ లేకుండానే వ్యాపారం చేస్తున్నట్లు గమనించి సీజ్ చేశామని అన్నారు. పెట్రోల్ బంక్ లో 20 లక్షల 37 వేల 248 రూపాయల విలువ గల ఉన్న 9992 లీటర్ల పెట్రోల్, 10,022 లీటర్ల డీజిల్ లను కూడా సీజ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖీలలో డిప్యూటీ తహసిల్దారులు సంతోష్ సింగ్ ఠాగూర్, రవీందర్,సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్





(మొదటి పేజీ తరువాయి...)

కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు.ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. వెంట నాయకులు ముస్కు ఎల్లారెడ్డి,గడ్డం నారాయణ రెడ్డి,నక్కల రవీందర్ రెడ్డి, ఏవో తిరుపతి, ఏఈవో హరీష్,రైతులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాల నిర్వహణకు సమావేశం





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) మార్చి 24:** ఏప్రిల్ నెలలో మహనీయుల జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు , బీసీ వెల్ఫేర్ అధికారి వినోద్ ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో , ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు,యాసర్లరాజకుమార్ (తిమోతి) శ్రీ భూక్యసాయిరాం నాయక్ , ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య పాల్గొని సమావేశంలో పలు విషయాలను చేశారు , ఏప్రిల్ 5వ తేదీన జరిగే బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 14వ జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు దృష్టికి తీసుకెళ్లారు, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు కలర్స్ వేయించడం, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద నిచ్చని ఏర్పాటు చేయడం పెద్దపల్లి జిల్లాలోని 14 మండలాలు మూడు మున్సిపాలిటీలు ఒక కార్పొరేషన్‌లో గల ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, అన్ని దళిత బహుజన అనగా వర్గాలకు సంఘాలకు సమాచారం ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు, జయంతి కార్యక్రమాలకు వివిధ ప్రాంతాలను వచ్చే వారికి భోజన వసతి, వాటర్ ప్యాకెట్స్ మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది, టెంటు కుర్చీలు బ్యాడ్జీలు కార్యక్రమానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా, అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ కు విజ్ఞప్తి చేయడం జరిగింది, అదనపు కలెక్టర్ దాసరి వేణు, బీసీ సంక్షేమ శాఖ అధికారి, వినోద్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు, సమావేశం ప్రారంభం కంటే ముందు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) బొంకూరి మధు యాసర్ల రాజకుమార్ (తిమోతి) శ్రీ భూక్య సాయిరాం నాయక్ , అదనపు కలెక్టర్,కి, బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీ వినోద్ కి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు శ మామిడిపల్లి బాపయ్య అదనపు కలెక్టర్ కు, పూల బొకే అందించి అభినందనలు తెలపడం జరిగింది,

## పంటనష్ట పోయిన రైతులు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదు

(మొదటి పేజీ తరువాయి...)

మండలాలకు చెందిన సుమారు 2వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని జిల్లా కలెక్టర్ ద్వారా వచ్చిన పంటనష్ట నివేదికను కూడా మంత్రులకు అందించడం జరిగిందని,దీనిపైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి వారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని,దానిపైన మంత్రి కూడా సానుకూలంగా స్పందించారని,ఈ అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రైతులు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని,అదే విధంగా 2 లక్షల రూపాయల మేర ఇంకా రుణమాఫీ కానీ వారికి కూడా త్వరలోనే రుణమాఫీ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

## నేడు జిల్లాకు సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాక

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి 24 :** పెద్దపల్లి జిల్లాకు సిపిఐఎం రాష్ట్రకార్యదర్శి జాన్ వెస్లీ మంగళవారం రానున్నట్లు పెద్దపల్లి జిల్లా ఎర్రవెల్లి ముత్యం తెలిపారు. ఈ మేరకు సోమవారం సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెద్దపల్లి కమాన్ నుండి అంబెడ్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ ఉంటుందనీ కావున సిపిఎం నాయకులు ప్రజలు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం రాష్ట్ర కార్యదర్శి అంబెడ్కర్ కి పూలమాల వేసి గోదావరిఖనిలో జరిగే ధర్నా కార్యక్రమనికి హాజరై ప్రజలు సమస్యలు పరిష్కరించాలని గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని అర్హులైన వారందరికీ ఇంటి నిర్మాణానికి భూమితో పాటు ఐదు లక్షల రూపాయలు వెంటనే చెల్లించాలని జరిగే కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందన్నారు .కనుక ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కల్లెపల్లి అశోక్, సిపెల్లి రవీందర్, మొదుంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్, తదితరులు పాల్గొన్నారు



# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



**ముస్తాబాద్ మార్చి 24(ప్రజాజ్యోతి):** అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముస్తాబా ద్ మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన గాడిచర్ల పర్సరాములు తండ్రి సాయిలు వయసు 50 సంవత్సరాలు అనే వ్యక్తి తన భూమి చదును చేసి బోర్లు వేయగా అప్పులు అయినాయని,అప్పు తీర్చుటకు తమ అన్నదమ్ముల పొత్తు లో ఉన్న భూమిలో నుండి రెండు గుంటలు అమ్మాడని అట్టి భూమి రిజిస్ట్రేషన్ కోసం తన అన్న లక్ష్మీ నర్సయ్య సంతకం పెట్టలేదని,అప్పులు తీర్చలేక భూమి రిజిస్ట్రేషన్ అయితలేదని బాధతో జీవితం పై విరక్తి చెంది తేదీ 23-3-2025 రోజున రాత్రి చిప్పలపల్లి పెద్దమ్మ గుడి వద్దకు వెళ్లి గుడి గంటలకు ఉరివేసుకొని చనిపోయినాడు అని మృతిని భార్య గాడిచర్ల పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని,మృతునికి ఇద్దరు కుమారులు సంతానం కలరు అని ముస్తాబాద్ ఎస్సై గణేష్ తెలిపారు.

# దొంగతనం కేసులో ఆరు నెలలు జైలు శిక్షతో పాటు 100/- రూపాయల జరిమానా

**ముస్తాబాద్ మార్చి 24(ప్రజాజ్యోతి):** దొంగతనం కేసులో నిందుతునికి ఆరు నెలలు జైలు శిక్షతో పాటు 100/- రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పు వెల్లడించినట్లు ముస్తాబద్ ఎస్.ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.పోలీసు తెలిపిన వివరాల ప్రకారం తేదీ 11-11-2024 రోజున ముస్తాబాద్ మండలం మద్దికుంట శివారులోని మెట్టు శ్రీ రాజా రాజేశ్వర (శివాలయం) ఆలయంలో గల హుండీ దొంగతనం జరిగిందని.ఈ మేరకు గుడి సూపర్ వైజర్ పెంజర్ల బాలరాజు ముస్తాబాద్ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ఎస్సై గణేష్ దర్యాప్తు అనంతరం దొంగతనం చేసిన దుబ్బాక మండలం శిలాజీ నగర్ కి చెందిన పిట్టల అలియాస్ కలియ అంజయ్యని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.అనంతరం ఎస్సై గణేష్ కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలిమల సందీప్ వాదించగా కోర్టు సి.ఎం.ఎస్. ఎస్.ఐ. శ్రావణ్ యాదవ్,కోర్టు కానిస్టేబుల్ ఆదేపు దేవేందర్ సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ నిందితుడికి ఆరునెలలు జైలు శిక్షతో పాటు 100/- రూపాయల జరిమానా విధించినట్లు ముస్తాబద్ ఎస్.ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మృతుని కుటుంబానికి చేయూత



**ముస్తాబాద్ మార్చి 24(ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద యువకుడు అనవేని సత్యం అకాల మరణంతో మృతుని భార్య ఇద్దరు కుమార్తెలు అనాథల అయ్యారన్నారు. కూలీ పని చేసి కుటుంబాన్ని సాకే ఇంటి పెద్దను కోల్పోవడంతో కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు.మృతుని కుటుంబ సభ్యులకు ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్ల రాంగోపాల్,ప్రధాన కార్యదర్శి పిట్ల విట్టల్,మాజీ ఎం పి టి సి గజ్జల రాజు,గొడుగు శంకర్, జాల బిక్షపతి,శ్రీకాంత్,నర్సింలు,రా జ మల్లయ్య,విద్యాధర్,బిక్షపతి,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు ఎంఎల్ఏ భరోసా కల్పించాలి

- బిజెపి కిసాన్ మోర్చా నేత సింగిరెడ్డి కృష్ణారెడ్డి



**చొప్పదండి, మార్చి 24(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలంలో పంట నష్టపోయిన రైతులకు ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం పరామర్శించిభరోసాకల్పించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మండల ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు పంట నష్టపోయిన రైతులను, రాష్ట్ర మంత్రులు గాని, శాసనసభ్యులుగాని పరామర్శించకపోవడం విడ్డూరమని అన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునే ఆలోచనలో లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామాల్లో అకాల వర్షం, గాలి దుమారాల ధాటికి దెబ్బ తిన్న వివిధ రైతుల మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించారు. ఆయన వెంట బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మి నారాయణ,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి అన్నారు. ప్రభుత్వం దృష్టికి రైతుల సమస్యను తీసుకు వెళ్తామని భరోసా కల్పించారు. ఒక్క కాట్నపల్లి, మల్లన్న పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనే సుమారు మూడు వందల ఎకరాల పంట నష్టం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టం అంచనాలు రూపొందించి నివేదిక పంపమని క్షేత్ర స్థాయి అధికారులను అదేశించలేదని చెప్పారు. దీనితో గతంలో మాదిరే ఎలాంటి నష్ట పరిహారం అందదనే ఆందోళన లో రైతులు ఉన్నారని అందుకే స్థానిక శాసన సభ్యులు ఒక్కసారి నియోజక వర్గం పర్యటించి రైతుల్లో భరోసా నింపాలని ఆయన కోరారు. వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు తయారు చేస్తున్న పంట నష్ట పరిహార నివేదికలు ఏ రోజుకారోజు గ్రామ, మండల పంచాయతీ నోటీసు బోర్డులో అంటించాలని, ప్రజల అభ్యంతరాలను పరిష్కరించాలని కోరారు. సర్వే పారదర్శకంగా సాగాలనిఅంతే కాని అధికార పార్టీ నాయకుల దొడ్ల లో కూర్చుని నివేదికలు రూపొందించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.ఒకవైపు భూగర్భ జలాలు తగ్గిపోయి రైతులు ఆందోళన లో ఉంటే మరోవైపు చేతికి అందివచ్చిన పంటలు అకాల వర్షాలతో నెలమట్టమవడం చూసిరైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రకృతీ వైపరీత్యాలను తట్టుకోడానికి పంటల భీమాను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులకు మొండి చేయి చూపిందని అన్నారు. ఇలాంటి విపత్తు సంభవించినప్పుడు రైతులు నష్ట పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు తోట కోటేష్, గొల్ల గట్టయ్య ,మొగిలి సారయ్య,, గన్ను నరసింహారెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు,దొంతి సారపు సంపత్ , గుమ్లాపూర్ మాజీఉపసర్పంచ్ విలసాగరం అంజయ్య , సాదుల రమేష్ వెంకటరమణ ,బండారి సంపత్ రైతులు చీకటి శ్రీనివాస్ ,ఎడవల్లి లచ్చయ్య, దొంతి సారపు కనకయ్య ,గన్ను బుచ్చిరామ్రెడ్డి ,వెంకటస్వామి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకను దోచుకోవడానికి కాళేశ్వరం పై రాద్ధాంతం

- కుంగిన ప్రాజెక్టుకు ఎందుకు మరమ్మతులు చేపట్టడం లేదు
- రైతులను ఆదుకునే వరకు తమ పోరాటం ఆగదు
- మాజీ మంత్రి కొప్పుల,మాజీ ఎమ్మెల్యే కోరుకంటి



**గోదావరిఖని , మార్చి 24 (ప్రజా జ్యోతి):** ఇసుకను దోచుకోవడానికి కాళేశ్వరం ప్రాజెక్టుపై అధికార పార్టీ నేతలు నానా రాద్ధాంతం చేస్తున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టీబీజీకేస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.పంట పోలాలకు నీతిని అందించకుండా రైతులను సిఎం రేవంత్ రెడ్డి అరిగోస పెడుతున్నారని విమర్శించారు.రాష్ట్రంలో నీరు లేక పంటలు ఎండిపోయి రైతులు తల్లడిల్లుతున్నారని,ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పంట పొలాలకు సరిగ్గా నీరు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు.ఎన్నికల సమయంలో సాధ్యం కానీ హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించేందుకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కార్యకర్తలతో కలిసి దాదాపు 180 కిలోమీటర్లు గోదావరి గోస పేరుతో పాదయాత్ర నిర్వహించి తమ పార్టీ అధినేత కేసీఆర్ కు సమస్యలను వివరించారని పేర్కొన్నారు.దీనిపై కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని,ఒకసారి గోదావరి వద్దకు వెళ్లి చూస్తే వారికే అర్థమవుతుందన్నారు. మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ పదవి దక్కించుకున్నదని, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి సాగు నీటిని ఆపాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం తాగు,సాగు తాగునీటితో సస్యశ్యామలం అయ్యే వరకు ఊరుకునేది హెచ్చరించారు.విలేఖరుల ఈ సమావేశం లో నాయకులు కౌశిక హరి,రాకం వేణు,బోడ్డు రవీందర్,గాదం విజయ,కృష్ణ వేణి,కవిత సరోజిని,ఆడప శ్రీనివాస్,బొబ్బలి సతీశ్ కుమార్,సట్టు శ్రీనివాస్,బుర్ర వెంకన్న, కొడి రామకృష్ణ,రామరాజు,అవునూరి వెంకటేష్,గుర్రం పద్మ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు తొర్రి కొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎస్వీఆర్ గార్డెన్ లో ఇఫ్తార్ విందు.



**సుల్తానాబాద్, మార్చ్ 24(ప్రజా జ్యోతి):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు తొర్రి కొండ ప్రభాకర్ రమాదేవి ఆధ్వర్యంలో స్థానిక ఎస్వీఆర్ గార్డెన్లో ముస్లిం మైనార్టీలకు తన సొంత ఖర్చులతో ఇఫ్తార్ విందును కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు తోర్రికొండ ప్రభాకర్ రమాదేవి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నేత దణ్నాయక్ శ్రీనివాసరావు తో పాటు పలువురు హాజరై సహపంక్తి భోజనాలను వడ్డించారు. ఈ సందర్భంగా తొర్రికొండ ప్రభాకర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీలకు ఇఫ్తార్ విందు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం ఆనందాన్నిచ్చిందని స్పష్టం చేశారు. అల్లా దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని తొర్రి కొండప్రభాకర్ రమాదేవి వేడుకున్నారు. పవిత్ర రంజాన్ పండుగను ముస్లిం మైనార్టీ సోదరి సోదరులు అత్యంత సంతోషాలతో జరుపుకోవాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీలు ఉపవాసం ఉండి తమ యొక్క దైవమైన అల్లాను ప్రార్థించి అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటారని వారు స్పష్టం చేశారు. అన్ని మతాలు సమానమైన భావంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకుంటారని వారు స్పష్టం చేశారు. తొర్రి కొండ ప్రభాకర్ తన సొంత ఖర్చులతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్ తో పాటు ముస్లిం మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ కార్మిక మహాసంఘ్ జాతీయ అధ్యక్షుడిగా కంది శ్రీనివాస్ గౌడ్






- **పెద్దపల్లి జిల్లా బిఎంఎస్ కార్యవర్గం హర్షం**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ), మార్చి 24:** ఒరిస్సా రాష్ట్రంలోని తాల్చేరు లో 22 నుండి 23వ తారీకు వరకు జరిగిన భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంస్థ అయినా అఖిల భారతీయ కాంట్రాక్టు కార్మిక మహా సంఘ్ జాతీయ మహాసభలను ఘనంగా నిర్వహించింది. ఈ మహాసభకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కేరళ కర్ణాటక రాజస్థాన్ మహారాష్ట్ర బీహార్ పలు రాష్ట్రాలకు సంబంధించిన కార్మిక నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సభలో తెలంగాణ రాష్ట్రం నుండి అఖిల భారతీయ కాంట్రాక్ట్ కార్మిక మహాసంఘ్ జాతీయ అధ్యక్షుడిగా కంది శ్రీనివాస్ గౌడ్ ను ఎన్నుకోవడం పట్ల పెద్దపల్లి జిల్లా బిఎంఎస్ కార్యవర్గం హర్షం వ్యక్తం చేస్తున్నది. ఈ సందర్భంగా కంది శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేస్తానని వేతన సంహిత కోడ్(whage code) సామాజిక సాంహిత కోడ్(social security code )ను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మిక రంగంలోని కాంట్రాక్ట్ వ్యవస్థలో కార్మికుల దోపిడీ అన్యాయాల నియంత్రణకు పటిష్టమైన చట్టం తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. కార్మిక సంక్షేమ మండళ్ళ ద్వారా ఫిర్యాదు పరిష్కార మార్గాలను మరింత బలపరిచి కార్మికులకు సులభతరంగా న్యాయం పొందేలా కృషి చేస్తామన్నారు. ఒకే దేశం ఒకే వేతన విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ అలాగే బోనస్ అర్హతను 42 వేలకు పెంచాలని ఆయన అన్నారు. ప్రావిడెంట్ ఫండ్ ను వాస్తవ జీతం ద్వారా గణించి ఇవ్వాలి అలాగే పెన్షన్ ద్రవ్యయోల్బణ భత్యంతో కలిపి చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాసభలో బిఎంఎస్ కేంద్ర కార్యదర్శి రామ్ నాథ్ గణేష్ వేలు రాధా కృష్ణన్ కె.వి రాధాకృష్ణన్ ఒడిశా రాష్ట్ర బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి పృధ్విరాజ్ పాండా ఏ బి టి ఎం ఎం ప్రధాన కార్యదర్శి సచిన్ మేంగలే తపన్ దే దేవేంద్ర కౌశిక్ అనిల్ కుమార్ సాహు శ్రీనివాస రావులు పాల్గొని కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన వేతన సామాజిక భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతామన్నారు.

# అట్టహాసంగా ఆల్ఫోర్స్ లో సమ్మోహనం




- **విద్యా వ్యవస్థలో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తాం**
- **ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**

**సుల్తానాబాద్ మార్చి 24 (ప్రజా జ్యోతి ):** భవిష్యత్తులో విద్యా వ్యవస్థలో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తామని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో సోమవారం సమ్మోహనం పేరిట నిర్వహించిన వార్షికోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా వ్యవస్థ లో సమూల మార్పులు తీసుకొస్తూ భవిష్యత్తులో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తామని అన్నారు పోటీ ఏదైనా ఆల్ఫోర్స్ విద్యార్థులే ముందుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థులు సెల్ఫోన్లకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఈ విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా విద్యార్థులు పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. వివిధ రంగాల్లో పథకాలు సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సైతం కార్పొరేట్ ఒకదీటుగా విద్యనందిస్తున్న ఆల్ఫోర్స్ విద్య సంస్థలను ప్రత్యేకంగా అభినందించారు, మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యావేత్తలు మార్పులు తీసుకురావడం ఇప్పుడు ముందుంటుందని అందుకే తెలంగాణ ప్రాంతంలోనే ఒక పెద్ద సంస్థగా ఎదిగిందన్నారు. కార్యక్ర మంలో ఏఎంసి చైర్మన్ ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ వైస్ చైర్పర్సన్ బిరుదు సమతా కృష్ణ, కందుకూరి ప్రకాష్ రావు, చిలుక సతీష్, ప్రిన్సిపాల్తో పాటు అధ్యాపకు బృందం,. విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈ నెల 26న తారుపల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం

- **వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 24:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తారుపల్లి గ్రామంలో ఈనెల 26 బుధవారం రోజున ఉదయం 8 నుండి ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి తెలిపారు ఈ సదు అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పురాతన వరి రకాలను సంరక్షించినందుకు యాదగిరి శ్రీనివాస్ కు జాతీయ అవార్డు



**రామగిరి, మార్చి 24 (ప్రజాజ్యోతి ):** మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన పురాతన వరి రకాల సేకరణకర్త సంరక్షకుడు అయిన యాదగిరి శ్రీనివాస్ ఎఈఓ రైతు సేవ విభాగంలో గోల్డెన్ నంది అవార్డు తో సత్కరించబడ్డారు. హైదరాబాద్‌లోని సుందరయ్య కళా నిలయంలో జరిగిన ఉగాది పురస్కార్ 2025 కార్యక్రమంలో సర్వేజన సుఖినోభవంటు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సూర్యనారాయణ ఈ అవార్డును ప్రదానం చేశారు. అరుదైన వరి విత్తనాలను సంరక్షించడంలో శ్రీనివాస్ చేసిన మార్గదర్శక పరిశోధన కృషిని ప్రశంసించారు. గోల్డెన్ నంది అవార్డు అందుకున్న యాదగిరి శ్రీనివాస్ నీ సోమవారం మాజీ జడ్పీటీసీ గంటా వెంకటరమణ రెడ్డి శాలువాతో సత్కరించారు. వ్యవసాయానికి ఆయన చేసిన కృషిని ప్రశంసించారు. స్థానిక నాయకులు రాపెల్లి రమేష్, ప్రసాద్, సిలివేరి అభి ఈ సన్మాన కార్యక్రమానికి హాజరై, యాదగిరి శ్రీనివాస్ తన వినూత్న ప్రయోగాలను కొనసాగిస్తూ ముమ్మందు తమ గ్రామానికి మరింత గుర్తింపు తెస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబానికి చేయూత




**ముస్తాబాద్ మార్చి 24(ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద యువకుడు అనవేని సత్యం అకాల మరణంతో మృతుని భార్య ఇద్దరు కుమార్తెలు అనాధల అయ్యారన్నారు. కూలీ పని చేసి కుటుంబాన్ని సాకే ఇంటి పెద్దను కోల్పోవడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.మృతుని కుటుంబ సభ్యులకు ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్ల రాంగోపాల్,ప్రధాన కార్యదర్శి పిట్ల విట్టల్,మాజీ ఎం పి టి సి గజ్జల రాజు,గొడుగు శంకర్, జాల బిక్షపతి,శ్రీకాంత్,నర్సింలు,రా జ మల్లయ్య,విద్యాధర్,బిక్షపతి,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ గాయకుడిగా ఉగాది అవార్డు అందుకున్న శంకర్ గౌడ్




**రామగిరి, మార్చి 24 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలం బేగంపేటకు చెందిన బుర్రా శంకర్ గౌడ్ సోమవారం బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ ద్వారా ఉగాది అవార్డుతో సత్కరించబడ్డారు. సామాజిక అవగాహనకు ఆయన చేసిన విశేష కృషికి ఆయనను ఉత్తమ గాయకుడిగా గుర్తించారు. గత 30 సంవత్సరాలుగా శంకర్ గౌడ్ పర్యావరణ పరిశుభ్రత, ఎయిడ్స్ నిర్మూలన, మద్యపాన నిషేధం, అక్షరాస్యత కార్యక్రమాలు (అక్షర ఉజ్వల), అటవీకరణ, పారిశుధ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వంటి ముఖ్యమైన సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. ఆయన పాటలు సమాజంలో స్ఫూర్తి దాయకంగా నిలిచాయి. శంకర్ గౌడ్ ఉత్తమ గాయకుడిగా అవార్డు అందుకునగా రాజకీయ నాయకులు, పలువురు ప్రముఖులు తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# రాజాపూర్ నీ విపత్తు ప్రాంతంగా మారుస్తున్న సింగరేణి పేలుళ్ళు

- కొంగుతున్న రోడ్లు, పగుళ్లు వస్తున్న ఇళ్లు, ఆరోగ్యంపై గ్రామ ప్రజల ఆందోళన
- రక్షణ సూత్రాలను వల్లిస్తూ, అమలుకు తిలోదకాలిస్తున్న సింగరేణి యాజమాన్యం..
- డిప్యూటీ జనరల్ అఫ్ మైన్స్ సేఫ్టీ సత్వరమే చర్య తీసుకోవాలనీ
- రాజాపూర్ ఓపెన్ కాస్ట్ భూ నిర్వాసితుల సంక్షేమ సంఘం పిర్యాదు

**రామగిరి, మార్చి 24 (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) రామగుండం ఏరియా – 3లోని ఓసిపి–2 విస్తరణ ప్రాజెక్ట్ కొరకు చేపట్టిన భారీ బ్లాస్టింగ్ కార్యకలాపాలు బుధవారం పేట & రాజ్‌పూర్ గ్రామ పరిసర ప్రాంతాలలో తీవ్రమైన మౌలిక సదుపాయాల నష్టం, పర్యావరణ విపత్తుకు దారితీస్తున్నాయని రాజాపూర్ ఓపెన్ కాస్ట్ భూ నిర్వాసితుల సంక్షేమ సంఘం ప్రతినిధులు సోమవారం సౌత్ సెంట్రల్ జోన్ డిప్యూటీ జనరల్ అఫ్ మైన్స్ సేఫ్టీ కార్యాలయనికి ఇండియన్ పోస్ట్ ధ్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. విస్తరణ ప్రాజెక్టు కొరకు సింగరేణి అధికారులు చేస్తున్న బ్లాస్టింగ్ ల వల్ల సమీపంలో ఉన్న భారీగా ట్రాఫిక్ ఉండే పెద్దపల్లి–మంథని ప్రధాన రోడ్డు నిరంతరం భూగర్భ కంపనాల ప్రభావం కారణంగా వేగంగా క్షీణిస్తూ గుంతలు, రోడ్డు కుంగిపోవడంతో ప్రమాదం పొంచి ఉందన్నారు. ఏదైనా విషాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని నిర్వసితులు ప్రశ్నిస్తున్నారు.

## ఇళ్లలో పగుళ్లు, రాళ్లు పడిపోవడం, పెరుగుతున్న ఆరోగ్య సమస్యలు :

రహదారి దెబ్బతినడమే కాకుండా, సమీప గ్రామాల నివాసితులు నిరంతర బ్లాస్టింగ్ వల్ల తమ ఇళ్లలో పగుళ్లు ఏర్పడ్డాయని, నివాస గృహాలపై రాళ్లు పడిపోవడం వల్ల ప్రాణాలకు తమ భద్రతకు గణనీయమైన ముప్పు ఏర్పడిందని ఆ ఫిర్యాదులో నివేదించారు. గ్రామానికి సమీపంలోజరుగుతున్న పెల్లుళ్లతో అధిక ధూళి, కాలుష్యం కారణంగా ఆరోగ్య పరిస్థితులను మరింత దిగజార్చుతున్నాయన్నారు. వాయు కాలుష్యానికి నిరంతరం గురి కావడం వల్ల తమ గ్రామ ప్రజల్లో శ్వాస కోశ సమస్యలు, కంటి ఇన్ఫెక్షన్లు, ఇతర వ్యాధుల బారిన పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు.

## పర్యావరణ ఉల్లంఘనలు, నియమ నిబంధన అమలులో నిర్లక్ష్యం :

భద్రత మరియు పర్యావరణ నిబంధనలను పాటిస్తున్నట్లు సింగరేణి యాజమాన్యం చెప్పుకుంటున్నప్పటికీ, గాలి, నీటి నాణ్యత, శబ్ద కాలుష్య స్థాయిలు, జీవవైవిధ్యం, భూమి క్షీణత, భూగర్భ జలాల క్షీణత వంటి కీలకమైన పర్యావరణ అంశాలను పరిగణనలోకి తీసుకోవడంలో కంపెనీ విఫలమైందని భూ నిర్వాసితుల సంక్షేమ సంఘం ప్రతినిధులు వాదిస్తున్నారు. బ్లాస్టింగ్ కార్యకలాపాలు రోజువారీ జీవితాన్ని దెబ్బతీయడమే కాకుండా దీర్ఘకాలిక పర్యావరణ హానిని కూడా కలిగించాయన్నారు.

## విచారణ చేపట్టి సమస్యను పరిష్కరించండి :

సింగరేణి యాజమాన్యం ఆర్జీ–3 ఏరియా ఓసిపి–2 విస్తరణ కోసం కొనసాగిస్తున్న ఈ రకమైన కార్యకలాపాల వల్ల



ఏర్పడిన పర్యావరణ, సామాజిక ప్రభావంపై సమగ్ర దర్యాప్తు చేయాలని బాధిత వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. పర్యావరణ నియమ నిబంధనలను గాలకోదిలిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇప్పటి వరకు ఏర్పాడిన నష్టాన్ని తగ్గించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రాజాపూర్ భూ నిర్వాసితుల సంక్షేమ సంఘం ప్రతినిధులు అధికారులను కోరారు. జీవితాలు, జీవనోపాధి, పర్యావరణం ప్రమాదంలో ఉన్నందున, పరిస్థితి మరింత దిగజారక ముందే తక్షణ ప్రభుత్వ జోక్యం కోసం నివాసితులు విజ్ఞప్తి చేస్తున్నారు. కాగ ప్రస్తుతానికి రాజ్‌పూర్ గ్రామ ప్రజలు అసురక్షిత వాతావరణం యొక్క ముప్పు మధ్య జీవిస్తూ, న్యాయం కోసం, వారి పెరుగుతున్న దుస్థితికి పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారు.

# హమాలీ కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ చెల్లించేలా చర్యలు తీసుకోవాలి
- అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ( ప్రజా జ్యోతి) , మార్చి 24:** “కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలోని హమాలీ కార్మిక సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని హమాలి కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సోమవారం తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కార్మిక క్షేత్రమైన పెద్దపల్లి జిల్లాలో వేల సంఖ్యలో హమాలీ కార్మికులు బరువులు బస్తాలు మోస్తూ పనికి తగ్గ వేతనం లభించక చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారని హమాలీ కార్మికులకు పని భద్రత లేదని, ఆయా గోడౌన్ ల యాజమాన్యాలు, హెచ్ఎంటి కాంట్రాక్టర్లు అరకోర వేతనాలు చెల్లిస్తూ హమాలీ కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తూ పనులు చక్కబెట్టుకుంటున్నారని, హక్కుల కోసం మాట్లాడితే పనుల నుండి తొలగిస్తూ బీహార్ వలస కార్మికులను రప్పించి స్థానిక హమాలీ కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా హమాలీ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న స్థానిక కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ కనీస సౌకర్యాలు కల్పించకుండానే బిల్లులు పాస్ చేసుకుంటూ లాభాలు గడిస్తున్న హెచ్ఎంటి కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని, బస్తా రేట్ విధానంలో తేడా లేకుండా రాష్ట్రవ్యాప్తంగా కామన్ రేట్ ప్రకటించాలని పేర్కొన్నారు.కార్మిక సమస్యలపై చర్చించుటకు సంబంధిత అధికారులు యూనియన్ ప్రతినిధులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సివిల్ సప్లైస్ కార్పోరేషన్ మేనేజర్ ను కలిసి దాదాపు ఏడు సంవత్సరములుగా పెండింగ్లో ఉన్న పిడిఎస్ లారీ మామూళ్ల హెచ్చింపు గురించి కాంట్రాక్టర్ల గురించి తెలియజేయగా అందుకు వారు అనుకూలంగా స్పందించి ఈ నెలాఖరు వరకు కాంట్రాక్టర్లతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని, ఈ లోగా పిడిఎస్ బియ్యం లోడింగ్ రవాణా కై ఎలాంటి అంతరాయం కలుగకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఏ. వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జంగా సంపత్ యాదవ్, కొమ్ము మధుకర్, కామ భూమన్న,బండారు రమేష్, గట్టయ్య, గాండ్ల సంపత్, కొమ్ము సందీప్, వై తిరుపతి , పెద్ద బొంకూర్ రాజు, గోపి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.